క్లుప్తంగా

వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలి



వాహన తనిఖీలు చేపడుతున్న పోలీసులు

నేరడిగొండ: వాహనదారులు వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని బోథ్ ఎక్స్‌రోడ్ ప్రాంతంలో పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

వంతెన నిర్మించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బోథ్: మండలంలోని నక్కలవాడ వద్ద నూతన వంతెన నిర్మించాలని బోథ్ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం తహసీల్దార్ సుభాష్ చందర్‌కు వినతిపత్రం అందించారు. లోలెవల్ వంతెన ఉండడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. అలాగే రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్, కుంట వెంకట రమణ, భీమ బుచ్చన్న, మడావి భీం రావ్, మేడిచెల్మ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



పరిశీలిస్తున్న ఎంపీడీవో రమేశ్

బోథ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బోథ్ ఎంపీడీవో రమేశ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల దుస్తుల కొలతలను జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. మూత్రశాలలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరామర్శ

బోథ్: బోథ్ మండలంలోని ధన్నూర్(బి) గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి, రాంరెడ్డిలు ఇటీవల మృతి చెందడంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామానికి చెందిన బద్దం ప్రభాకర్ రెడ్డి, జక్క శ్రీనివాస్ రెడ్డిలు అనారోగ్యంతో బాధపడుతుండగా.. వారిని పరామర్శించారు.

నేరడిగొండ: మండలంలోని పలు కుటుంబాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం పరామర్శించారు. బుగ్గారం(బి) గ్రామానికి చెందిన దేగావత్ సంతోష్, రాథోడ్ విష్ణులు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారికి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేరడిగొండ: మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన నల్ల లక్ష్మణ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ శుక్రవారం వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

నేటి నుంచి మహంకాళి జాతర

సిరికొండ: మండలంలోని వాయిపేట్ గ్రామంలో నేటి నుంచి మహంకాళి జాతర ప్రారంభం అవుతుందని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఉదయం కినాక శంభు స్వామి మహరాజ్‌తో ప్రత్యేక పూజ కార్యక్రమంతో జాతర ప్రారంభమవుతుందన్నారు. జాతర 15 వరకు కొనసాగుతుందని, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇచ్చోడ: ఇచ్చోడ మండల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజు తెలిపారు. ఇచ్చోడ, నర్సాపూర్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మహాత్మా జ్యోతిబా పూలేకు నివాళి

జిల్లా వ్యాప్తంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు పూలే చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న అధికారులు



నేరడిగొండ: కుమారిలో..



బేల: నివాళులర్పిస్తున్న ఎంపీడీవో



ఇచ్చోడలో..



ఉట్నూర్‌రూరల్: నినాదాలు చేస్తున్న నాయకులు



ఆదిలాబాద్: నివాళులర్పిస్తున్న ఆర్ఎం, ఆర్టీసీ సిబ్బంది



ఆదిలాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న అధికారులు



తాంసి: పూలమాల వేస్తున్న తహసీల్దార్ లక్ష్మి



తలమడుగు: నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

ఉట్నూర్‌రూరల్: బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల నాయకులు మండలంలోని గంగన్నపేట గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భాగిరథ, రాజేశ్వర్, కొందేరి రమేశ్, వేషరావు, వెంకటేశ్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



నిరసన తెలుపుతున్న ముస్లింలు

బేల: మండల కేంద్రంలోని మదీనా మసీదు వద్ద ఆల్ ఇండియా పర్సన్‌లా పిలుపు మేరకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు బిల్లు వ్యతిరేకంగా శుక్రవారం ముస్లింలు నల్లబ్యాడ్జీలను ధరించి, నిరసన తెలిపారు. మౌలానా నియాజ్ హైమద్ కాస్మి మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ముస్లింలకు అణుగదొక్కేందుకు బిల్లు తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, మైనార్టీ నాయకులు అక్తర్, అబ్దుల్ ఖాలిక్, షేక్ అల్తాఫ్, ఎజాజుద్దీన్, మొబీన్ ఖురేషి, షేక్ జబీ పాల్గొన్నారు.

పూలే ఆశయసాధనకు కృషి చేయాలి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

నేరడిగొండ: మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన నివాసం వద్ద పూలే 199వ జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూలే జీవితం ఆదర్శప్రాయం

ఉట్నూర్‌రూరల్: అట్టడుగు వర్గాల్లోని ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయులు పూలే దంపతులని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో పూలే జయంతి నిర్వహించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే దంపతుల చేసిన త్యాగం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో నాయకులు సామప్రభాకర్‌రెడ్డి, మర్సుకోల తిరుపతి, ఫయీం, తదితరులు పాల్గొన్నారు.

‘మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం’

తాంసి: రానున్న రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవా రం నేరడిగొండ ఎమ్మెల్యే నివా సంలో భీంపూర్ మండలంలోని తాంసి(కె) గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు భుజంగ్‌రావు, వినోద్, రషీద్, గంగన్న, దేవన్నతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగయ్య, లింబాజీ, లస్మన్న, గంగయ్య, సంతోష్, అఫ్రోజ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను కలిసిన అంబేడ్కర్ సంఘం నాయకులు

ఇచ్చోడ: మండలంలోని ముఖార(బి) గ్రామానికి చెందిన అంబేడ్కర్ సంఘం నాయకులు శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను నేరడిగొండలో మర్యాద పూర్వకంగా కలిశారు. దళిత కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. మాజీ సర్పంచ్ అడవ్ మారుతి, నాయకులు పాల్గొన్నారు.

జీపీలకు నిధుల కటకట..!



బిల్లుల స్టేటస్‌ను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

- కుంటుపడుతున్న అభివృద్ధి
- రిపేర్‌కు వచ్చిన చేతి పంపులు, బోరు బావులు
- పట్టించుకోని అధికారులు

ఆదిలాబాద్‌రూరల్: గ్రామ పంచాయతీలకు గత కొన్ని నెలలుగా నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో గ్రామాలాభివృద్ధి కుంటుపడుతుందని పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో ఏదైనా సమస్య నెలకొంటే ఆ సమస్యలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్తే సరే అంటున్నారు తప్పా పరిష్కరం అవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్‌ల వేతనాలు తప్పా ఇతర నిధులు ఇవ్వకపోవడంతో తాము సైతం ఏమీ చేయలేపోతున్నామని పలువురు పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు.

ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో..

మండలంలో 34 గ్రామ పంచాయతీలు ఉండగా సుమారు ఒక్కొక్క జీపీకి సంబంధిత పంచాయతీ కార్యదర్శి అత్యవసర సమయంలో అప్పు, సొప్పు చేసి రూ. 1.50 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టి ఉన్నామని పలువురు పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో వడ్డీలు చెల్లించక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేసిన పనులకు బిల్లులు పెట్టిన బిల్లులు పాసై కాకుండా రిజక్ట్ అవుతున్నాయని పేర్కొంటున్నారు.

ఏజన్సీలు నిరాకరణ..

గ్రామ పంచాయతీలకు సామగ్రి క్రెడిట్ ఇచ్చే ఏజన్సీ వద్దకు వెళ్తే మీ పాత బిల్లులే బకాయిలు ఉన్నాయని, వాటిని చెల్లించేంత వరకు ఇచ్చే ప్రసక్తే లేదని సామగ్రి క్రెడిట్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. తాము చేసేదేమీ లేక కొన్ని సందర్భాల్లో సంబంధిత గ్రామ పంచాయతీలో సమస్య ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించలేపోతున్నామని పేర్కొంటున్నారు.

వేసవిలో ఇబ్బందులు

ఈ ఏడాది వర్షాకాలంలో వర్షాలు అంతంతా మాత్రంగానే కురిశాయి. దీంతో భూగర్భ జలాలు అడుగంటాయి. పలు గ్రామాల్లో నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. బోరు బావులలో, చేతి పంపులలో మరింత లోతులో పైపులు వెద్దమంటే గ్రామ పంచాయతీలలో నిధులు లేక ఇబ్బంది ఎదుర్కొంటున్నామని పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో వివిధ పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ ఆ నిధులు అందులో బాటులో ఉన్న వాటిని సైతం విత్‌డ్రా చేసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

‘వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం’



కూలీలతో మాట్లాడుతున్న భరత్ చౌహాన్

ఉట్నూర్‌రూరల్: ఉపాధిహామీ కూలీలకు వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భరత్ చౌహాన్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని గంగాపూర్ శివారులో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు, రైతు కూలీలను మోసం చేసిందన్నారు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ

బోథ్: మండలంలోని రేండ్లపల్లె గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో వినూత్న శుక్రవారం విచారణ చేపట్టారు. కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ ఫౌజియా తబస్సుమ్ విధులు నిర్వహించడం లేదని ఆరోపణలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. గురువారం సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైందన్నారు. ఆమెకు మెమో జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప జన్మదినోత్సవం



పాల్గొన్న భక్తులు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని బెల్లూరి అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప జన్మనోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. సంతోష్ శర్మ బృందంచే వేద మంత్రోచ్ఛారణల నడుమ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బెల్లూరి అయ్యప్ప ఆలయ గౌరవ అధ్యక్షుడు జీవన్, తదితరులు పాల్గొన్నారు.

నలుగురు అరెస్ట్

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు శుక్రవారం అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పిట్ల హరీశ్, కొండ వినోద్ కుమార్, అగ్గిమల్ల సన్ని, మడావి గోపాల్‌లను పట్టుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి రూ.760తో పాటు పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ సోయం బాపురావ్, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్

బజార్‌హత్నూర్: రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని మాజీ ఎంపీ సోయం బాపురావ్ అన్నారు. జైబాపు, జై భీమ్, జైసంవిధాన్ అభియాన్ ర్యాలీలో భాగంగా శుక్రవారం మండలంలోని దేగామ గ్రామం నుంచి బజార్‌హత్నూర్ వరకు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, జాదవ్ నరేశ్, ఆత్రం సుగుణ, ఆడే గజేందర్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. మొదట దేగామ గ్రామంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని పూలమాల వేసి నివాళులర్పించారు.

దేగామలో నిరసన..

దేగామ గ్రామంలో బజార్‌హత్నూర్ సాగునీటి ప్రాజెక్టులో మా గ్రామం ముంపుకు గురైన, మాకు పునరావాసం కల్పించలేదని ఎందుకు మా గ్రామానికి వచ్చారని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్‌ను నిలదీశారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు జాదవ్ నరేశ్, మాజీ జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, జల్కే పాండురంగ్, కొమ్రం సత్యవతి, బొడ్డు గంగారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయల్

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్ కాలనీలో శుక్రవారం హరిహర ధర్మక్షేత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనెల 9న అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రారంభం కాగా, శుక్రవారం మహా గణపతి హోమం, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ, స్వామి వారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆలయ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



ఆలయానికి తరలివచ్చిన భక్తజనం

వంగిన విద్యుత్ స్తంభం



ఇంద్రవెల్లి: మండలంలోని హర్కపూర్ పరిధిలోని మచ్చపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుకు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ఒకవైపు ఒరగడంతో ప్రమాదం పొంచి ఉంది. ఏ మాత్రం చిన్న గాలిదూమరం వచ్చిన రోడ్డుపై విద్యుత్ తీగలు తెగిపడే అవకాశం ఉంది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇసుక రీచ్‌ల గుర్తింపు కోసం పరిశీలన



పరిశీలన చేస్తున్న మైనింగ్ ఏడీ, తహసీల్దార్లు

బేల: మండలంలోని సాంగిడి, కాంఘర్‌పూర్ రెవెన్యూ గ్రామాల శివారుల్లోని పెన్‌గంగలో ఇసుక రీచ్‌లను శుక్రవారం మైనింగ్ శాఖ జిల్లా ఏడీ రవీందర్, మండల తహసీల్దార్‌లు కొట్నాక రఘునాథ్‌రావులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక రీచ్‌లను పరిశీలించి, గుర్తించామన్నారు. వారి వెంట భూగర్భజలాల అధికారి పుల్లేరావు, మండల రెవెన్యూ సర్వేయర్ అఖిల, తదితరులు ఉన్నారు.